జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 10 | మే | 2026 ◆ పేజీలు : 4



# పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయం
## ఎమ్మెల్యే రాగమయి

- రూ..30 లక్షలతో సి.సి, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**సత్తుపల్లి మే 09 (ప్రజాజ్యోతి)** పట్టణ అభివృద్ధే ప్రధాన అజెండాగా, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ 21వ వార్డులో రూ.. 30లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో

మిగతా 2 లో...




- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగొలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సిఎస్

# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగొలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షించగా, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబం ధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో డిఎస్డీవో సునీల్ రెడ్డి, సీపివో శ్రీనివాస్, డిఈవో చైతన్యజైనీ,వ్యవసాయ,విద్యాశాఖ,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...
## ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మే 09 (ప్రజా జ్యోతి)** నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు కాలం రమాదేవి ఇంటి నిర్మాణం పూర్తి అవ్వడంతో, శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించుకున్న ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందజేసి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవటం, నిర్మాణం పూర్తి అవ్వటం, నిరుపేదలకు చిరకాల వాంఛ కోరిక తీరిందని అన్నారు. ప్రతి ఒక్కరూ కోరుకునేది ఇల్లు పర్మినెంట్ గా ఉండాలని,అది కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత,కాజా శ్రీను, ఇమామ్, డి ఎన్ చారి, ఆంగోతు రామారావు, చిట్టెమ్మ, వార్డ్ కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ సత్యసాయి ప్రేమామృత విద్యానికేతన్ ప్రకృతి వైద్యాలయాలకు శంకుస్థాపన

**చింతకాని మే09ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు:** నాగులవంచ గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్ మరియు పకృతి వైద్యాలయాలకి వేదోక్త మంత్ర పఠనాలతో శనివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. ఈ విద్యాసంస్థలో కేజీ టూ పీజీ వరకు విలువలతో కూడిన ఉచిత కంప్యూటర్ విద్య తో పాటు అగ్రిటేక్ లో సాంకేతిక శిక్షణ అందించడం జరుగుతుందని శ్రీ సత్యసాయి సంస్థల బాధ్యులు వెల్లడించారు.నాగులవంచలో జన్మించిన ఆంధ్రా రాష్టానికి చెందిన విజయవాడ వాసి చల్లా కోటయ్య 3 కోట్ల రూపాయల విలువైన 5ఎకరాల భూమిని దానం చేశారు శంకుస్థాపన



మిగతా 2 లో...

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, ఎస్సై పుష్పాల రామారావు

**వైరా మే 9 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో మెరిసిన ఆణిముత్యాలు అని పదో తరగతిలో 500 పైగా మార్పులు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైరా ఎస్సై పుష్పాల రామారావు పేర్కొన్నారు. విద్యార్థులు విద్య మీదనే దృష్టి పెడితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి అగ్రహారం ఎనిమిదో వార్డులో ఇటీవల పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే నేపథ్యంలో, 8వ వార్డు అభివృద్ధి



మిగతా 2 లో...

# పట్టణ అభివృద్ధే ప్రధాన ధ్యేయం ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)
పట్టణ ప్రజలకు మునిసిపాలిటీ తరఫున ఎటువంటి లోటు లేకుండా, అభివృద్ధి ప్రధాన అజెండాగా పరిపాలన సాగిస్తున్నామని, వార్డులలో డ్రైనేజీలు ఎప్పటినుంచో పాడైపోయి ఉన్నాయని, కావలసిన చోట సీసీ రోడ్డు కూడా ఏర్పాటు చేస్తున్నా మని, పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అభివృద్ధి కచ్చితంగా చేసి తీరుతామని అన్నారు. పట్టణ ప్రజలు ఏరి కోరి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నందుకు, వారి అభివృద్ధి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొత్తూరు ఉపసర్పంచ్ రామ్మోహన్ రెడ్డి,గాదె చెన్నారావు,ఆంగోతు రామారావు,షరీఫ్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ సత్యసాయి ప్రేమామృత విద్యానికేతన్ ప్రకృతి వైద్యాలయాలకు శంకుస్థాపన



(మొదటి పేజీ తరువాయి...)
అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సీతంపేట సర్పంచ్ ఆళ్ల మణెమ్మ ,వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా), బయ్యన బాబు (ఎన్ఆర్ ఐ సీతంపేట), డైరక్టర్ లు చల్లా కోటయ్య, మాధవరపు నాగేంద్ర(మం), వంగవేటి భాస్కర్ రావు(నేలకొండపల్లి), శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్, శ్రీ సత్యసాయి ధ్యానమండలి చైర్మన్ బిక్షమ్య గురూజీ ,మాదిరాజు రామచంద్ర రావు, చెరుకూరి కృష్ణమూర్తి, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితులలో బరోసా నింపుదాం

- పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్ నేతాజీ




**చింతకాని మే09ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు:** తన పుట్టినరోజు సందర్భంగా తలసేమియా పిల్లల కు పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు నేరడ సర్పంచ్ దూసరి నేతాజీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తలసేమియా అంటే ఒక జన్యుపరమైన రక్త రుగ్మత. ఈ వ్యాధి ఉన్న వారిలో హిమోగ్లోబిన్ సరిగా ఉత్పత్తి కాదు. దీనివల్ల వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది అని సామాన్య మధ్య తరగతి వారికి ఇది పెను భారంగా ఉంటుంది అని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలబడి బరోసా కల్పించాలని కోరారు

# ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొగ్గుల శ్రీనివాసరెడ్డి నియామకం



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత సర్పంచ్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి ను నియమిస్తూ తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలనీ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలు గెలిచేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. మండల అధ్యక్షులుగా నియమితులైన శ్రీనివాసరెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి రామన్నపాలెం సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రో అశ్విని లక్ష్మీపురం సర్పంచ్ నాగిరెడ్డి ములుగుమాడు సర్పంచ్ గంటా తిరుపతమ్మ తక్కెళ్ళపాటు సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి మీనవోలు సర్పంచ్ కోట కన్నమ్మ ఇనగాలి సర్పంచ్ దోమందుల అనసూయమ్మ ఎర్రుపాలెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# నూతన దంపతులకు ఆశీర్వాదం

- ఆశీర్వదించిన మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్, మే 09 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రంలో లావూరి సుక్యా నాయక్, సైదమ్మ దంపతుల కుమారుడు రాజేంద్ర వివాహ రిసెప్షన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. నూతన దంపతులను ఆశీర్వదించిన వారిలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ, సీపీఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు ఉప్పర శ్రీను, గద్దె రామారావు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తేళ్లూరి రమేష్, జరపల శివకృష్ణ, గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యులు జరపల లావణ్య, మరిది శేషు, షేక్ మీరా సాహెబ్, బిఆర్ఎస్ నాయకులు భూక్య శ్రీను, మూడవత్ శివసాయి , బాధావతు గంగు, గుగులోతు శ్రీను, షేక్ నాగుల్ మీరా, మార్తి నరసింహారావు, గోపీనాథ్, చిట్టూరి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా కర్నాటి నియామకం



**బోనకల్, మే 9 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు ను నియమిస్తూ తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కర్నాటి మాట్లాడుతూ...నాపై ఎంతో నమ్మకంతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బోనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ముందుగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలు గెలిచేందుకు కృషి చేస్తానని అన్నారు. కర్నాటి రామకోటేశ్వరరావు బోనకల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైనందుకు మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



(మొదటి పేజీ తరువాయి...)
కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య అధ్యక్షతన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం వార్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహాల ప్రాంగణంలో ప్రతిపగల విద్యార్థులకు సన్మానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా ఎస్సె పుష్పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎనిమిదో వార్డ్ లోని ఉదారపు జనార్ధన్ కుమార్తె రిత్విక(550 మార్కులు, బాలమర్తి నాగేశ్వరరావు కుమార్తె జెస్సిక 548, నల్లగట్ల తిరుపతిరావు కుమారుడు కమల్ 540, భగవాన్ దాస్ మనవరాలు బేతపూడి సుగన్ హంస 540, కోలా వంశీ తనయుడు అఖిల్, షేక్ మొగలాలి తనయుడు రహీం531,మోదుగు కిషోర్ కుమార్, మోదుగు రేఖ 529, యాండ్రాతి వెంకటేశ్వర్లు, ధను శ్రీ, తో పాటు పలువురిని అభినందిస్తూ ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సమాజంలో చదువుతూనే గౌరవం పొందవచ్చు అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలకా చిన్నకోటయ్యను నాయకులు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షతో చదివిస్తున్నారని. వారి ఆకాంక్షకు అనుగుణంగా ఉత్తమ ప్రతిభతో ఉన్నత ఫలితాలతో కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ఫెడరేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నానబాల రామకృష్ణ జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ జన్మదిన వేడుకలు, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా కేక్ కట్ చేశారు.తదుపరి ప్రతి సభ్యుడు ఆయనకు ఆత్మీయ ఆలింగనంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు.ఇలాంటి కార్యక్రమాలు మన జర్నలిస్టుల మధ్య ఉన్న సమన్వయం మరియు స్నేహభావాన్ని చాటి చెబుతాయని తన జన్మదిన వేడుకలలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్,కోశాధికారి వేములకొండ రమేష్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,ప్రధాన కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,మధు పులిపాటి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న హైదరాబాదులో తెలంగాణ జన సమితి ప్లీనరీ

- గోడ పోస్టర్ ను ఆవిష్కరించిన అపార్టీ నాయకులు




**బోనకల్, మే 9(ప్రజా జ్యోతి):** ఈనెల 12 తేదీన హైదరాబాదులోనే జలవిహార్ నెక్లెస్ రోడ్డు నందు తెలంగాణ జన సమితి నాలుగువ ప్లీనరీ ని నిర్వహించనున్నట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, జిల్లా కోఆర్డినేటర్లు మందాసు శ్రీనివాసరావు, బట్టు రాజేంద్ర నాయక్, బోనకల్ మండల అధ్యక్షుడు బీరెల్లి వాసు తెలిపారు. మండల కేంద్రంలో ప్లీనరీకి సంబంధించిన గోడ పోస్టర్లను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపగాని శంకర్రావు మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నాటి కేసిఆర్ నాయకత్వం కొత్త రాష్ట్రానికి ఉద్యమ ఆకాంక్షలు వెలుగులో కొత్త అభివృద్ధి నమూనాను రూపొందించి ఆర్థిక, రాజకీయ, సామాజిక సమన్యాయం దిశగా ముందుకు సాగకపోగా సీమాంధ్ర పాలన విధానాన్ని కొనసాగించారని విమర్శించారు. కాంట్రాక్టులు, కమిషన్లు, నోట్లు, ఓట్లు, సీట్లు, కేంద్రంగా కెసిఆర్ పరిపాలన సాగిందని విమర్శించారు. ప్రజలందరికీ పైసల్లో వాటా కల్పించగల ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థ కావాలని తెలంగాణ జన సమితి పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన ఆర్థిక, రాజకీయ, సామాజిక, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల సంస్కరణ పై విస్తృత చర్చల నిర్వహిస్తూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చదువు, బోధించు, సమీకరించు, పోరాడు అనే పిలుపుతో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తితో ప్రజలను సంఘటితం చేస్తూ తెలంగాణ జన సమితి పోరాడుతుందని తెలిపారు. ఈ ప్రయాణంలో భాగంగా గతాన్ని ప్రధానమంత్రి చేయాలని కోరారు. సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈనెల 12న హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోనే జలవిహార్ లో తెలంగాణ జన సమితి నాలుగు రాష్ట్ర ప్లీనరీ ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్లీనరీ కి ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపి నియామకం



**చింతకాని మే09ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు:** చింతకాని కాంగ్రెస్ అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపిను నియమించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క – నందిని గార్ల ఆశిశులతో భట్టి విక్రమార్క యొక్క ముఖ్య అనుచరుడిగా.తరతరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కుటుంబాలకు దక్కిన గౌరవం2007వ సంవత్సరంలో మధిర నియోజకవర్గంలో.భట్టి విక్రమార్క కు నిర్వహించిన ప్రగతి యాత్రకు ఆకర్షితులై ప్రత్యక్షంగా రాజకీయంగా ప్రవేశం. మండల వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుండి మొదటి సారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మండల పార్టీ బాధ్యతలు.కాంగ్రెస్ పార్టీ భావజాలానికి నిలువెత్తు రూపమైన కన్నెబోయిన గోపి ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనంద వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా.కన్నెబోయిన గోపి మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించటం పట్ల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ కి,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ ,సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హమాలీలకు గుర్తింపు కార్డు, ప్రమాద భీమా కల్పించాలి

- సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను కలిసిన నాయకులు



**బోనకల్, మే 9(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం నిర్వహిస్తున్న మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కష్టపడి పనిచేస్తూ ధాన్యం బస్తాలను కాంటా నిర్వహిస్తూ లారీలోకి లోడు చేస్తున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, బోనకల్ మండల కన్వీనర్ గుగులోత్ నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని బోనకల్, ముష్టికుంట్ల గ్రామాల్లో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి వెళ్లి హమాలీ కార్మికులతో మాట్లాడారు. వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించారు. ఏళ్ల తరబడి కార్మికులు అత్యంత కష్టతరమైన పని చేస్తూ ప్రభుత్వానికి తోడ్పాటు అందించినప్పటికీ ప్రభుత్వం హామాలి కార్మికుల్ని గుర్తించటం లేదని విమర్శించారు. దేశ అభివృద్ధిలో వీరి పాత్ర గణనీయం అయినప్పటికీ వీరిని గుర్తించడం లేదని అన్నారు. హామాలి కార్మికులకు ప్రభుత్వం ప్రత్యక్ష బోర్డులు ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు అందించి ప్రతి హమాలీ కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వీరి కుటుంబానికి ఉచిత వైద్యం ఆరోగ్య సౌకర్యం కల్పించాలని, పిల్లలకు చదువులు తోడ్పాటు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి తో హామాలి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హమాలిని ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీలు దొప్ప వీరబాబు ,కొమ్మినేని సీతారాములు, బొడ్డుపల్లి రామారావు, కొత్త అప్పయ్య , పండగ లింగరాజు, బొడ్డుపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11 నుంచి విద్యా వారోత్సవాలు

- మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య



**బోనకల్, మే 9 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 99 రోజు ల ప్రగతి ప్రణాళిక ప్రజా పాలనలో భాగంగా ఈనెల 11 నుంచి 25 వరకు విద్యా వారోత్సవాలు జరగనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తెలిపారు. ఈ విద్యా వారోత్సవాలను మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరగనున్నట్లు ఆయన అన్నారు. ఈ వారోత్సవాలకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరు కావచ్చునని అన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ విద్యా వారోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ విద్య వారోత్సవాల్లో విద్యార్థులకు యోగ, సంగీతం , నృత్యం, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్ , కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి వివిధ అంశాలను నేర్పించబడునున్నట్లు ఆయన తెలిపారు. ఈ విద్యా వారోత్సవాల్లో పాల్గొనే విద్యార్థులకు అల్పాహారం, స్నాక్స్ అందించబడునని అన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఈ విద్యా వారోత్సవాలకు హాజరు కావచ్చు అని అన్నారు. హాజరయ్యే విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి లిఖితపూర్వకంగా అనుమతి తీసుకొని హాజరు కావాలని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య కోరారు.

# స్కూల్ స్థలదాత చల్లా కోటయ్య కు ఘనంగా సత్కారం చేసిన గ్రామ పెద్దలు



**చింతకాని మే09ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు :** నాగులవంచలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్ మరియు పకృతి వైద్యాలయాలకు 3 కోట్ల రూపాయల విలువైన 5ఎకరాల భూమిని దానం చేసిన నాగులవంచలో జన్మించిన ఆంధ్రా రాష్టానికి చెందిన విజయవాడ వాసి చల్లా కోటయ్య గారిని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ కోదండరామస్వా మి దేవస్థానం మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, మెంబర్ వెచ్చా మంగ య్య, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, అనగాని రామారావు, సిరసాని బాబు, నన్నక అప్పారావు , గౌరయ్య లు శాలువ కప్పి సత్కరించారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**కారేపల్లి, మే 9,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ – లలిత దంపతుల 29వ వివాహ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాందాస్ నాయక్ – లలిత దంపతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుట్టకింది గుంపు సర్పంచ్ ఉండం రాఘవులు, గంగారాం తండా సర్పంచ్ నూనవత్ కిరణ్ నాయక్, సీతారాంపురం సర్పంచ్ కిషోర్, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బానోత్ రాందాస్, గుగులోత్ భగవాన్ దాస్, అజమీరా ఇర్యా, బాబు, రాంజీ, మండల మైనారిటీ నాయకులు గౌస్, రాజేష్, లావుద్యా ఈర్య, ఖాసీం, గాంధీ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన సిపిఎం నాయకులు



**బోనకల్, మే 9 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రావినూతల గ్రామం గమిడి వలరాజు సూరమ్మల కుమారుడు సాయి కుమార్, భార్గవి ల వివాహము శనివారం ఏ యస్ ఆర్ ఫంక్షన్ హాల్ జానకీపురం నందు శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు సిపిఎం పార్టీ నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం బోనకల్ మండలం కార్యదర్శి కిలారు సురేష్, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు జోనిబోయిన గురవయ్య, రావినూతల 1,2 వ శాఖ శాఖ కార్యదర్శులు మంద వీరభద్రం కొంగర గోపి, వార్డ్ మెంబర్ యరగని నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ గండు సైదులు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, అజ్మీరా వెంకటేశ్వర్లు, షేక్ నన్నే సాహెబ్, నంచర్ల బ్రహ్మం, జోనిబోయిన సాయి ప్రకాష్, బిఆర్ ఎస్ నాయకులు ముడావత్ సైదా, బోయినపల్లి మాధవరావు, గ్రామ పెద్దలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# రాంబాబు మృతికి బొంతు సుమలత నివాళి



**సత్తుపల్లి మే09(ప్రజా జ్యోతి)** పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం యూత్ మాజీ అధ్యక్షులు మలిశెట్టి రాంబాబు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వారి స్వగృహానికి వెళ్లి, రాంబాబు మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా వైరా ఏమ్మెల్యే రాందాస్ నాయక్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కారేపల్లి, మే 9, ప్రజాజ్యోతి:** వైరా ఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ – లలిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలనుశనివారం సింగరేణి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జంట అందరికి ఆదర్శంగా ఉండి, అష్టైశ్వర్యలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు బానోత్ హీరాలాల్, మోతి వీరాస్వామి, అంగోత్ మాత్ర, నునవత్ కిరణ్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు గుగులోత్ భీముడు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. హనీఫ్, మండల కిసాన్ ఖేత్ అధ్యక్షలు కడియాల సుధాకర్, మేదరి రాజ పాల్గొన్నారు.

## చెరువు మట్టి పంట పొలాలకు పౌష్టికాహారం

- ధనసరి పుల్లయ్య



**కారేపల్లి, మే 9, ప్రజాజ్యోతి:** చెరువు మట్టి పంట పొలాలలో వేసుకోవడం వల్ల భూమిలో పోషకాలు పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చు, పంట పొలాలకు పౌష్టికాహారం లాంటిదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం అప్పాయిగూడెం చెరువు నందు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములలో చెరువు మట్టిని వేసుకోవడం వల్ల పోషకాలు పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్,ఇరిగేషన్ డి ఈ వెంకట్ నాయక్ , ఇరిగేషన్ ఏఈ లు నాగయ్య , అప్పారావు,అప్పాయిగూడెం ఏఈవో మున్ని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చొద్దు.

- జిల్లా వ్యవసాయ అధికారి.



**కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పరిధిలోగల సింగరేణి, అప్పాయిగూడెం గ్రామాల పరిధిలోగల పంట పొలాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడు తూ వరి, మొక్కజొన్న పంటలను కోసిన అనంతరం ఆ పంట అవశేషాలను కాల్చకూడదని వాటిని కాల్చకుండా భూమిలో కలిగి దున్నటం వలన భూమిలో పోషకాలు పెరుగుతాయని, పంట వ్యర్థ్యాలను తగులబెట్టడం వల్ల పర్యావరణానికి, నేలకు, రైతు ఆదాయానికి ఎంతో నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మున్ని, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

- ప్రమాదకరంగా ఉన్న సినిమా హాల్ సెంటర్ చౌరస్తా
- మరో ప్రాణం బలి తీసుకునేలోపు చర్యలు తీసుకోండి
- సినిమా హాల్ చౌరస్తాలో డివైడర్–రింగు ఏర్పాటు చేయాలీ
- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ డిమాండ్



**బోనకల్, మే 09(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బోనకల్ మండల కేంద్రంలో సినిమా హాల్ సెంటర్ చౌరస్తాలో శనివారం చోటుచేసుకుంది. బోనకల్ గ్రామంలో ప్రమాదాలకు నిలయంగా సినిమా హాల్ సెంటర్ చౌరస్తా ఉన్నది. రోజురోజుకు ట్రాఫిక్ రద్దీగా ఉండటంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలకు నిలయంగా మారుతున్న ఈ ప్రధాన చౌరస్తాలో వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేయాలని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ అధికారులను డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. బోనకల్ మండల కేంద్రానికి చెందిన నిమ్మతోట సొందు శనివారం బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి స్టేట్ బ్యాంకు వైపు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన డీసీఎం వాహనం అతను ప్రయాణిస్తున్న టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సొందుకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోనకల్ సినిమా హాల్ సెంటర్ ప్రధాన చౌరస్తాలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్నప్పటికీ రోడ్డు భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని మండిపడుతున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ… ఇంకా ఎన్ని ప్రమాదాలు జరిగితే అధికారులు మేల్కొంటారు..? ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి” అని డిమాండ్ చేశారు.ప్రజలు కూడా ప్రమాదకరంగా మారిన ఈ చౌరస్తాలో ప్రయాణించాలంటే శాశ్వత పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## మూడునియోజక వర్గాల మండల అధ్యక్షుల నియామకం

- ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అనుమతితో జిల్లా లోని ఖమ్మం, పాలేరు,మధిర నియోజక వర్గాలలోని అన్ని మండల అధ్యక్షులుగా నియమించినట్లు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటించారు.ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కేలోత్ దేవ్ సింగ్ ను, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొప్పుల అశోక్ ను, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా తోట వీరభద్రం ను,కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటరెడ్డిని, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొడాలి గోవిందరావు ను, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా భానోత్ కిషోర్ ను,మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా గుడిపూడి బుచ్చిరామయ్య ను,చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా కన్నేబోయిన గోపి యాదవ్ ను, బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా కర్నాటి రామకోటేశ్వరరావు ను,మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా పారుపల్లి విజయ్ ను, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా బొగ్గుల శ్రీనివాసరెడ్డిని, మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా తలుపుల వెంకటేశ్వర్లు ను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు అందించి, పార్టీని అభివృద్ధి పరిచిన మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు, ముందు ముందు అధినాయకత్వం సహకారంతో గత మండల అధ్యక్షులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.అదేవిధంగా నూతనంగా నియమించబడిన మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కమిటీల ఏర్పాటుకు సహకరించిన టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, మాజీ కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లకు కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

## కన్నుల పండువగా జీవద్వజ, గంగమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని లింగం బంజర– రామలింగాపురంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో జీవ ధ్వజ యంత్ర పుణప్రతిష్ట,గంగమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు.సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ,నిర్వాహక కమిటీ,ప్రముఖ పురోహితుడు పెమ్మరాజు అచ్యుత రామారావు శర్మతో కలిసి వేద పండితులు నాగసాయి శర్మ,కిరణ్ కుమార్ శర్మ,ఆదిత్య శర్మ,రాము శర్మలు మూడు రోజులపాటు ఈ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక పూజలు శాస్త్రోతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ,కర్మణ, పుణ్యాహవచనం, గర్తన్యాసము,జీవద్వాజ యంత్రస్థాపన,ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టాపన, పూర్ణహుతి,మండప ఉద్వాసనలు,ఆశీర్వచనము కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు లింగం బంజార,రామలింగాపురం గ్రామస్తులతో పాటు సమీప గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయండి

**కారేపల్లి, మే 9, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామంలో మే 17 నుంచి 19 వరకు జరగనున్న ప్రజానాట్యమండలి పాటల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని సిపిఎం వైరా కార్యదర్శి భూక్యా వీరభద్రం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సింగరేణి మండల కమిటీ సమావేశం శనివారం ఎర్రబోడులో ఎండి ఇస్మాయిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా కలలను ప్రోత్సహించడం ప్రత్యామ్నాయ సంస్కృతి అభివృద్ధి చేయడానికి ప్రజానాట్యమండలి నిర్వహించే శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా కలల అభివృద్ధి కోసం శ్రమైక జీవన సౌందర్యాన్ని శ్రమజీవుల కష్టాలను ఆవిష్కరించే ప్రజా కళలు ప్రజలకు ఉపయోగపడతాయని అందుకోసం పాటిమీద గుంపులో జరిగే శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, మండల కమిటీ సభ్యులు దాసరి మల్లయ్య,వల్లబోయిన కొండల్ రావు,కేశ గాని ఉపేందర్, శాఖ కార్యదర్శి కరపటి సీతారాములు తేజ వత్ చందర్, బానోతు కిషన్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ధారావత్ వినోద్ కుమార్, ఎజ్జు యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.